# అల్లరి

ALLARI



## ప్రశ్నలు



- వేలెడంత పిల్లోడు.. చీరంతా తిరిగాడు?
  **- సూది**
- నల్ల బండ కింద నలుగురు దొంగలు?
  **- గేదె, పాల పొదుగు**
- గంపెడు శనగల్లో ఒక గులకరాయి?
  **- చందమామ**

## పెద్దల మాట

కోపం మాటల్లో ఉండాలి.. మనసులో కాదు! ప్రేమ మాటల్లోనే కాదు.. మనసులో కూడా ఉండాలి.

**- రవీంద్రనాథ్ ఠాగూర్**



## టంగ్ ట్విస్టర్స్



Eleven benevolent elephants

## దారి చూపండి



**పైన ఉన్న గుడ్లగూబ.. తన గూటిని చేరే దారి చూపండి.**

# అంతర్జాతీయ ఒంటెల సంవత్సరం

ఐక్యరాజ్య సమితి 2024 సంవత్సరాన్ని 'అంతర్జాతీయ ఒంటెల సంవత్సరం' (ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ క్యామెలిడ్స్)గా ప్రకటించింది. 90కి పైగా దేశాల్లో లక్షలాది ప్రజల జీవితాల్లో ఒంటెలు కీలకపాత్ర పోషిస్తున్న అంశాన్ని ప్రపంచానికి గుర్తుచేయడం దీని ఉద్దేశం. దీన్ని 2017లో దక్షిణ అమెరికా దేశం బొలీవియా ప్రతిపాదించింది. అదే ఏడాది ఐక్యరాజ్య సమితి ఆమోదం కూడా తెలిపింది. కాగా ఈ ప్రతిపాదన అమలుదిశగా బొలీవియాతోపాటు ఆసియా దేశం సౌదీ అరేబియా కూడా ముఖ్యపాత్ర పోషించింది. ఇక ఒంటెలు అంటే మనదేశంలో ఒక్క మూపురం ఉన్నవే కనిపిస్తాయి. ఇవి అరేబియా డ్రోమెడరీ రకానికి చెందినవి. వీటితోపాటు రెండు మూపురాలు ఉండే బ్యాక్ట్రియన్ ఒంటెలు, వన్య జాతికి చెందినవి, దక్షిణ అమెరికాలోనే కనిపించే లామా, అల్పకా, వన్య వికునా, గ్వానాకోలు కూడా ఒంటెల జాబితాలోకే వస్తాయి. ఇవి ఆయా దేశాల పర్యావరణంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఒంటెలు ప్రత్యేకించి ఎడారి, పర్వత ప్రాంతాల ప్రజల రోజువారీ జీవితంలో ప్రముఖంగా నిలుస్తాయి. ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కనిపించే ఒంటెలు 4కోట్ల 50లక్షల ఏండ్ల కింద అమెరికా ఖండంలో ఆవిర్భవించాయి. దక్షిణ అమెరికాలో ఆండీస్ పర్వత ప్రాంతాలు, ఆఫ్రికా, ఆసియా ఖండాల్లో ఎడారుల్లో ఒంటెలను బరువులు మోయడానికి, ప్రయాణాలకు ఉపయోగించుకుంటారు. ఎడారుల్లో నివసించే ఆదిమ తెగల జీవితంలో ఒంటెలు విడదీయలేని భాగం. పంటలు పండని ఎడారుల్లో ఒంటెలు ప్రజలకు పాలు, మాంసంతో ఆహార, పోషణ భద్రతను సమకూర్చిపెడతాయి. ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో ఒకటైన ఆకలిపై పోరాటంలో ఒంటెలు కూడా భాగంగా ఉన్నాయి. ప్రజలు పేదరికం నుంచి బయటపడటానికి, మహిళా సాధికారతకు కూడా ఒంటెలు హామీనిస్తున్నాయి. ఎడారులు, పర్వత ప్రాంతాల్లో ఉండే ప్రతికూల పరిస్థితుల్లో ఒంటెలు పాలు, మాంసం, ఉన్ని, ఎరువు, ప్రయాణం, ఆహారభద్రత, పోషణకు ఉపయోగపడుతున్నాయి. పారిశ్రామిక, వాహనాలు, ప్లాస్టిక్ కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతూ... వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్న సందర్భంలో ప్రజల్లో ప్రాణుల పట్ల అవగాహన పెంచడానికి 'అంతర్జాతీయ ఒంటెల సంవత్సరం' లాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయి.



## కనుక్కోండి

**కింది బొమ్మ సరైన నీడ ఏదో కనుక్కోండి.**






## పూరించండి



C E H R Y R

**బొమ్మ ఆధారంగా ఖాళీలను పూరించండి.**

## పద్యం - భావం

**మిరెము గింజ చూడ మీఁద నల్లగనుండు**
**కొఱికి చూడ లోనఁ జుఱుకు మనును**
**సజ్జనులగువారి సార మిట్లుండురా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** మిరియం గింజ పైకి నల్లగా కనిపిస్తుంది. కొరికి చూస్తే మాత్రం కారంగా, మంటగా ఉంటుంది. అలాగే, మంచివాడు కూడా పైకి చూడటానికి ఎలాంటి అలంకారాలు లేకపోయినా.. లోపలి హృదయంలో మాత్రం ఎంతో మేధాసంపత్తిని కలిగి ఉంటాడు.